మన ఆరోగ్య

# కథానికలు



సంకలనం :

డా॥ వేదగిరి రాంబాబు

# మనఆరోగ్య కథానికలు

సంకలనం :

**డా॥ వేదగిరి రాంబాబు**

✆ 2434320

ప్రచురణ

**శ్రీ షణ్ముఖేశ్వరి ప్రచురణలు**

డోర్.నెం. 28-3-49, సంజీవయ్య కాలనీ,

అరండల్‌పేట, విజయవాడ-520 002.

**MANAAROGYAM KATHANIKALU**
(Published in Manaarogyam Magazine)

Edited by :
**Dr. Vedagiri Rambabu**

© PUBLISHER

First Edition :
**November, 2012**

Price :
₹ 50-00

Cover Design :
**Balli**

Printer :
**...........**

Published by :
**Sree Madhulatha Publications**
28-3-49, Sanjeevaiah Colony,
Arundelpet, Vijayawada - 520 002.
Ph : 2434320 (O), Cell : 94401 72936

# ముందుమాట

'మన ఆరోగ్యం' పత్రికకి ఆరేళ్ళు నిండాయి. ఏడవ సంవత్సరం నడుస్తోంది. ఈ ఆరేళ్ళలో ఆరోగ్యానికీ, వైద్యానికీ సంబంధించి ఎన్నో విశేషాల్ని మీకందించడం జరిగింది. ఆరోగ్యం గురించి ఎప్పుడూ తెలుసుకోని ఎన్నో విషయాల గురించి చర్చించాం. ఇలా చెప్పుకుంటూపోతే ఇంకా ఇంకా చాలా విశేషాలుంటాయి.

ఇంతకాలం ఇలా ఆరోగ్యకరంగా తెలుగులో వస్తున్న మొదటి పత్రిక ఇదే. మాకీ గర్వకారణం మీరే !

ఆరోగ్య విషయాల్నే వైవిధ్యంగా అందిస్తే బాగుంటుందని ఆరోగ్య విషయాల్ని కథానికల ద్వారా చక్కగా విషయమర్థమయ్యేట్టు చెప్పించవచ్చనే ఆలోచనతో 'మన ఆరోగ్యం' మధ్య పేజీల్ని ఆరోగ్య కథానికలకు కేటాయించాం.

ఆరోగ్యానికి సంబంధించిన భిన్నవిషయాల మీద ప్రముఖ రచయితల కథానికల్ని ఈ శీర్షిక ద్వారా మీ కందించాం. మీరాదరించారు.

ఇవన్నీ శాశ్వత విలువలకు సంబంధించిన విషయాలు. అందుకే వీటిని గ్రంథస్థం చేయాలని సంకల్పించాం. ఈ ప్రయత్నమూ మీ అందరి ఆదరరాభిమానాల్ని చూరగొంటుందని ఆశిస్తున్నాము. ఈ కథానికలు వ్రాసిన ప్రముఖ రచయితలు, రచయిత్రులకు మా అక్షర కృతజ్ఞతాంజలులు.

**- పబ్లిషర్స్**

# విషయసూచిక


| వ.నెం. | విషయము | పేజీ.నెం. |
|---|---|---|
| 1. | **వేడికోలు వినవూ** (నందిరాజు పద్మలతా జయరామ్) | 7 |
| 2. | **సంకల్పం సగం బలం** (విహారి) | 16 |
| 3. | **డాక్టర్స్ వద్దు ! ప్లీజ్ !** (యర్రంశెట్టి శాయి) | 26 |
| 4. | **జర భద్రం కొడుకో...** (డా॥ కాలువ మల్లయ్య) | 36 |
| 5. | **గూడు - పంజరం...** (మంత్రవాది మహేశ్వర్) | 44 |
| 6. | **కూరాకులు** (ఐతా చంద్రయ్య) | 48 |
| 7. | **వైకుంఠయాత్ర** (కాటూరు రవీంద్ర త్రివిక్రమ్) | 55 |
| 8. | **ఆడపిల్లయితేనేం ?** (వల్లూరు శివప్రసాద్) | 61 |
| 9. | **అస్పష్ట ప్రతిబింబాలు** (డా॥ వేదగిరి రాంబాబు) | 69 |
| 10. | **అమ్మ బొమ్మ** (పోలాప్రగడ జనార్ధనరావు (జెన్ని)) | 76 |
| 11. | **మరోసైన్యం** (జి. నరసింహమూర్తి) | 86 |
| 12. | **కంటికి రెప్పతోడు** (మౌద్గల్య) | 90 |
| 13. | **ఈ ప్రశ్నకు సమాధానం ?** (డా॥ వేదగిరి రాంబాబు) | 98 |
| 14. | **ఏడవ నెంబర్ బెడ్** (మంత్రవాది మహేశ్వర్) | 102 |
| 15. | **తనదాకా వస్తేగానీ** (కురుమద్దాలి రాధికారాణి) | 108 |

# 1 వేడికోలు వినవూ...

- నందిరాజు పద్మలతా జయరామ్

ఇదేదో స్మశాన నిశ్శబ్దంలా వుంది. ఒక్కటే ఒక్క గుడి. ఇసిజి మిషన్‌తో కలిసి పల్స్ మానీటర్ చేస్తున్న రొద. కాలి బొటనవేలుకు తగిలించిన క్లిప్పుల ద్వారా




కాబోలు ఎదుటి గోడకి తగిలించిన స్క్రీన్‌లో రీడింగేదో కనిపిస్తోంది. ముక్కు, మూతి రెండింటినీ కప్పేస్తూ మాస్క్ తగిలించారేమో చూపుకి అడ్డంగా, ఇబ్బందిగా వుంది. కదిలించాలన్నా కదలని చేతులు, కాళ్ళూ. వీటికి తోడు నాకు అమర్చిన క్యాథ్. తయారైన మూత్రం తయారైనట్లుగానే ప్లాస్టిక్ కవర్లో నిండుతుందట. ఈ నరకయాతన నేనెన్నడూ ఎరగను. అసలు ఆస్పత్రి అంటేనే అసహ్యం. రోగులంటే రోత. ఫ్చ్! ఈ పరికరాల్ని నాకు తోడుంచి, మనుషులు మాత్రం కనిపించకుండా మాయమైపోయారు. అపుడపుడూ ఓ నర్సో, డాక్టరో మాత్రం బ్రతికున్నానా, లేదా అని ముక్కు దగ్గర వేలుపెట్టి చూడ్డం, రీడింగులేవో రాసుకోవడం, వెళ్ళడం. అంతే !

గట్టిగా అరవాలనీ, నన్ను అనవసరంగా ఇబ్బంది పెడుతున్నందుకు బాగా చీవాట్లేయాలనీ వుంది. ప్చ్! నోరు పెగలదే! అసలు పెదవులు విడివడితేనా !

"పాండురంగారావు గారూ !"

పిలుపు విన్పించి తల తిప్పాను. తిప్పాననే అనుకున్నాను.

"ఆc... ఆc... ఇట్స్ ఓకే ! టేక్ రెస్ట్. ఆర్యూ కంఫర్టబుల్ ?" పెద్ద డాక్టర్, మరో పిల్ల డాక్టర్‌తో పాటు వచ్చాడు.

''నేను మాట్లాడాలంటే మాస్క్ తొలగించాలి'' అని చెప్పాలని ప్రయత్నిస్తుండగానే,

"నో... ఇట్సాల్‌రైట్. స్ట్రెయిన్ అవద్దు. ఆక్జిన్ డిస్టర్బ్ అవుతుంది. రిపోర్ట్స్ చూస్తాం. తగ్గిపోతుంది లెండి. డోంట్‌వర్రీ !" నా భుజం తట్టాడు.

రిపోర్ట్స్ చదువుతున్న డాక్టర్ ముఖంలో రకరకాల భావాలు కనిపిస్తున్నాయి. చదివిన రిపోర్ట్‌ని టేబుల్‌మీద పెట్టి వెళ్ళిపోయాడు.

వెనుకనే అనుసరించి వెళ్తున్న సిస్టర్‌ని పిలిచి సంగతేంటో అడుగుదామని ప్రయత్నించా. ఉహు! లాభం లేకపోయింది. మళ్ళీ నేనూ, నా ఒంటరితనం. ఎందుకో గుండె బరువుగా వుంది. ఏడ్వాలనిపిస్తోంది. ఛ ! నాకు ఏడుపన్నా, ఏడ్చే వాళ్ళన్నా చాలా చీదర. అయినా ఊరుతున్న కన్నీరు కారుతున్న స్పర్శ.

మూడురోజుల క్రిందటి సంఘటనలు మెదులుతున్నాయి.

★ ★ ★ ★

"అదేం కుదరదండీ ! మాటంటే మాటే ! ఒకటిన్నర కన్నా తక్కువంటే ఎలా కుదురుతుంది ? ఇదంతా నాకే అనుకుంటున్నారా? చాలా మందికి షేర్ వుంటుంది. అయినా ఇన్నాళ్ళ బిజినెస్‌లో ఫార్మాలిటీస్ తెలుసుకోకుండా మాట్లాడితే ఎట్లా? ఫాలో కావాల్సిందే ! దట్సాల్." నిక్కచ్చిగా చెప్పాన్నేను.

"కాదులెండి సార్ ! ఈ ఒక్కసారికీ చూసీ చూడనట్లు వదిలెయ్యండి ప్లీజ్. నెక్స్టటైంకి సర్దేస్తాను. కష్టాల్లో వున్నా. ఏదో చిన్న ఎంటర్‌ప్రైజ్ మాది. టర్నోవర్ అంతగా లేదు. మార్కెట్ తెలుసుకద సార్. డౌన్‌లో వుంది." సైదులు గొణుగుతూంటే నాకు చిర్రెత్తుకొచ్చింది.

ఈ రకం దొంగ డైలాగ్స్ లక్షసార్లు విని వుంటాను. వాణిజ్య పన్నుల శాఖలో

అడుగు పెట్టిన ఈ పాతికేళ్ళలో ఎంతమందినో చూశాను. రెండురకాల అకౌంట్స్ మెయింటెయిన్ చేస్తారు వీళ్ళు. మాలాంటి ఆఫీసర్ల కోసం ఒకటి. అసలు లెక్కల వివరాలకోసం మరొకటి. ప్రొడక్షన్ తక్కువగా, సేల్స్ మరింత తక్కువగా చూపించి నష్టాల్లో వున్నామని మమ్మల్ని మభ్యపెడతారు. ఏడాదికేడాది బలపడుతూ కొత్త బ్రాంచీలు తెరుస్తూనే వుంటారు. ఈ స్టీల్ బిజినెస్సే అంత. తూకం, ధర, గేజ్ అన్నీ మోసాలే ! ఎంత లేదన్నా వీడికి ఏడుకోట్లన్నా మిగులు కనిపించి వుండాలని నా అభిప్రాయం. నెక్స్ టైం అంటున్నాడు. అప్పటి వరకూ నన్ను మా డిపార్ట్‌మెంట్ ఇక్కడే వుంచుతుందని ఏమిటి నమ్మకం ? అవకాశం, అవసరం కూడినపుడే, కూడబెట్టుకోవాలన్న సిద్ధాంతాన్ని, ఉద్యోగంలో చేరిన రోజునుంచి గాఢంగా నమ్మినవాణ్ణి నేను.

జూనియర్ రాజబాబుని పక్కకి పిలిచి చెప్పాను.

"ఈ పేద కబుర్లు నమ్మకు. ఈ పప్పులు నా దగ్గర వుడకవనీ, నేను చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్ననీ చెప్పు. లక్షన్నరకి సరే అంటే సరే ! లేకపోతే మొత్తం టాక్స్ కట్టమని చెప్పు. ఏదో మన పుణ్యాన ప్రభుత్వానికి ఓ పదిలక్షలు రాబడి వస్తుంది."

సంప్రదింపులు ఫలించాయి. లక్షా ముప్పైకి బేరం కుదిరింది. మొత్తం డబ్బును మా తోడల్లుడి ఖాతాలోకి జమచేయమని చెప్పి అకౌంట్ నంబర్ రాసి పంపాను. అప్పటికి అప్పుడే ఒక లక్షా డెబ్భై వేలకి టాక్సుని కుదించి, అప్పటికే కట్టిన దాన్ని తీసేసి, మిగిలిందాన్ని వెంటనే ప్రభుత్వ ఖాతాకి జమచేయమని ఆర్డర్ వేసి, నేనూ ఓ కాపీని ఫైల్ చేసుకుని కారెక్కాను.

"సార్ ! పెద్దమ్మాయి పురిటికి వచ్చింది. ఆపరేషన్ చెయ్యాలంట. పైసలూ..." సణిగాడు రాజబాబు.

అదే నాకు ఒళ్ళు మండేది. ఇంకా డబ్బు అకౌంట్‌లోకి చేరనే లేదు. అంతా నేనే తింటా నేమోఅని వీడి ఆరాటం. లేకి మనుషులు. లేకి బుద్ధులు. గట్టిగా తిట్టే అధికారం వుంది నాకు. కానీ, విషయాన్ని నలుగురికీ లీక్ చేస్తాడేమో అన్న భయం ఒకటి తగలడింది కదా ! అలా అని ఆ నలుగురూ నీతిమంతులా ! అబ్బే ! అందరూ గొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకునే రకాలే ! గురివిందగింజల బాపతే !

"సర్లే ! రాత్రికి ఇంటికొచ్చెయ్ ! సర్దేస్తాను." చాలా ఉదారంగా అన్నాను మనసులో చిచ్చు మండుతున్నా.

ఆఫీసు కారు ఇంటి ముందు దింపి వెళ్ళిపోయింది.

లంకంత కొంప, కార్ పార్కింగ్‌కి కొంత ఇవ్వగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో మొత్తం షాపులే తీసుకున్నాయి. ఫస్ట్‌ఫోర్‌లో నేనుంటున్నాను. పై రెండు అంతస్థులూ ఆఫీసులు అద్దెకు తీసుకున్నాయి. నేనుండడం అంటే, నేనూ, మా ఆవిడా. అంతే ! పిల్లలిద్దరూ స్టేట్స్‌లోనే వుంటున్నారు.

"ఎక్కడ చచ్చావ్ ? ఎప్పుడూ ఆ వంటగది, లేకపోతే పూజగది. మొగుడు తగలడ్డాడే, వాడి కిన్ని మంచినీళ్ళయినా ఇద్దామని వుండదు." సోఫాలో కూలబడుతూ అరిచాను. ఇంటికి రాగానే అలివేలు ఎదురొచ్చి, మంచినీళ్ళిచ్చి, బూట్లిప్పక పోతే నాకు కోపం ఆగదు. ఈ మధ్య ఆ అలవాటు తనే మానుకుంది. ఎప్పుడూ నా కంటబడకుండా వుండాలనే ప్రయత్నిస్తోంది.

"ఇష్టం వచ్చినట్లు మాట్లాడకండి. అమ్మాయి స్టేట్స్ నుంచీ మాట్లాడుతోంది. అయినా తమరు 'ఓ టైమ్‌కి వస్తారు' అని తెలిస్తే రెడీగా వుందును. ఊరంతా తిరిగి, ఎప్పటికో ఇల్లు గుర్తొచ్చి కొంప జేరే మనిషి కోసం ఎందాకని ఎదురుచూడను?" గయ్యిమంది అలివేలు.

ఈ మధ్య దీనికి నోరెక్కువైంది. మొదట్లో నోరు మెదిపేది కాదు. మాటకి మాట అంటోంది. దార్లో పెట్టకపోతే కష్టం.

"మాటలు జాగ్రత్తగా రానీ ! ఎవరికోసం తిరుగుతున్నాన్నేను ? మనకోసం. పిల్లల బాగుకోసం. తిని కూర్చుని తెగ వదురుతున్నావ్. ఒక్క రూపాయి సంపాదించుకురా చూద్దాం." కోపంగా అరిచాను.

"ఎవడడిగాడండీ ఇంకా, ఇంకా సంపాదించమని ? ఉన్నది చాలదా ! ఏం చేసుకుంటామండీ ఈ కట్టల కట్టలు డబ్బు ? ఎంతమంది ఉసురు పోసుకుంటున్నామో మనం. ఆ పాపం పోవడానికే కాళ్ళరిగేలా గుళ్ళల్లో ప్రదక్షిణాలు చేస్తున్నాను." తనూ గట్టిగానే అంటోంది.

ఈ దద్దమ్మకి ఎంత చెప్పినా అర్థం కాదు.

అవతలవాడు లక్షలు, కోట్లు అక్రమంగా సంపాదిస్తూంటే మనకిచ్చే రూపాయి పావలాకి అక్రమం, అన్యాయం అంటూ పేర్లు పెడుతోంది. ఇంట్లో వాళ్ళకే మనను అర్థం చేసుకునే హృదయం లేకపోతే ఎలా ? పిల్లలు ఎదగడానికీ, ఇంత ఆర్జించి

ఒక స్థాయికి రావడానికీ పెట్టుబడి పెట్టిన లక్షలు ఎక్కడ్నించి వచ్చాయి? రాజధానిలో ఇంద్రభవనాన్ని కట్టడానికి ఎన్ని కోట్లు ఖర్చయిందో ఈ పల్లెటూరు మొద్దుకేం తెలుసు? అసలు కోటిరూపాయలు అంటే ఒకటి ప్రక్కన ఎన్ని సున్నాలుంటాయో కూడా దీనికి తెలియదు. ఊళ్ళో గేదెల దగ్గర పాలు పితుక్కుంటూ బ్రతకాల్సిన మనిషిని, మహారాణీని చేసిన నా మీద గౌరవమే లేదేం ?

ఒళ్ళు మండిపోతోంది నాకు. పగలంతా తిరిగి, తిరిగి వున్నాను. వాగి, వాగి వున్నాను. అలసిపోయి వున్నాను. అందుకే కోపం తన్నుకొచ్చింది. ఇద్దరం మాటా, మాటా అనుకున్నాం. అలివేలు మీద చెయ్యి చేసుకునేంతగా గొడవయ్యింది. ఆమె చెంపమీద నా అయిదువేళ్ళూ ముద్రించానో లేదో తల గిర్రున తిరిగింది. కాలిక్రింది నేల కదిలినట్లయ్యింది. ఇక ఆ తర్వాత ఏమయిందో? ఇలా హాస్పిటల్‌లో శవంలా పడున్నాను.

★ ★ ★ ★

"అసలేమయిందక్కా ? ఏం జరిగింది ?" బావమరిది కైలాసం కంఠం అది.

కళ్ళు తెరిచి మాట్లాడాలనుకున్నాను. సెడేషన్ ఎఫెక్టేమో నోరూ, కళ్ళూ రెండు తెరవలేక పోతున్నాను. నెమ్మదిగా మాటలు మాత్రం విన్పి స్తున్నాయి.

"ఏం లేదురా ! ఏదో చిన్న విషయం మీద వాదించుకున్నాం. ఆవేశంలో నన్ను కొట్టారు. ఏడుస్తూ నేను గదిలోంచీ వెళ్ళిపోయాను. నా గదిలోకెళ్ళి పడుకున్నాను. అర్ధరాత్రి వచ్చి చూసేసరికి, ఇదిగో ఈ రకంగా కాలూ, చెయ్యి కొట్టుకుంటూ, మూతి వంకరపోయి భయంకరంగా వున్నారు. అంబులెన్స్‌లో రాత్రికి రాత్రే ఇక్కడికి తెచ్చాను. పక్షవాతమట. బి.పి. పెరిగి ఇలా అయిందట. ఆ తర్వాత గుండె పరీక్ష చేశారు. మూడు నాళాలూ మూసుకుపోయాయిట. ఏవో ఆపరేషన్లు చేయాలట." ఏడుస్తోంది అలివేలు.

ఇదా సంగతి ! నా పరిస్థితి ఇదా ! ఓరి దేవుడా ! ఎంత పనయ్యింది. గుండె ఆగిపోతోందేమో ఇపుడే అనిపిస్తోంది. చచ్చుపడిపోయిన కాళ్ళూ, చేతులూ గుర్తొస్తే భోరున బిగ్గరగా ఏడవాలనిపిస్తోంది. ఇదేమిటి? మెదడు మాత్రం పనిచేస్తోందేం? చెవులూ వినిపిస్తున్నాయి. ఈ గంతలు లేకపోతే కళ్ళు కూడా కన్పిస్తూనే వున్నాయి. వీళ్ళకి ఈ విషయం తెలుసో తెలియదో !

"పిల్లలు... పిల్లలొచ్చారా !" అడిగాను. అడిగాననే అనుకున్నాను కానీ నా మాట నాకే వినిపించలేదు మరి.

"కైలాసం ! త్వరగా డాక్టర్ని పిలవరా! ఏదో అవస్థ పడుతున్నార్రా" అలివేలు గాభరాగా అంటోంది.

"అనవసరంగా ఆయన్ని మీరు డిస్టర్బ్ చేస్తున్నారండీ ! ఐసియూలో వున్న పేషెంట్‌ని చూడ్డానికి ఎవ్వర్నీ అనుమతించం. ఏదో రికమెండేషన్ తెచ్చుకుంటారు – మమ్మల్ని, పేషెంట్‌నీ కూడా ఇబ్బంది పెడతారు. వెళ్ళండమ్మా ! ఆయనని రెస్ట్ తీసుకోనీండి." హాస్పటల్ స్టాఫ్ కాబోలు అదిలిస్తున్నారు.

"అదికాదండీ ! వారొక్కసారి సైగ చేసినా చాలు, తృప్తిగా వెళతాం. ఏమండీ... నేనండీ అలివేల్ని." గద్గదంగా వుంది అలివేలు కంఠం.

నాకు పశ్చాత్తాపం కలుగుతోంది. పాపం ఎంతగా బాధపెట్టానో తనని. 'సారీ' చెప్పాలనుంది.

"ఆయనేం మాట్లాడగలరు చెప్పండి. మాట పడిపోయింది కదా ! కంగారేం లేదు. నాలుగు రోజులాగండి. కోలుకుంటార్లెండి. ఇంక మీరెళ్ళండి." ఇందాకటి స్టాఫ్ గొంతు.

కైలాసం మాటలు విన్పిస్తున్నాయిప్పుడు.

"డాక్టర్ ! విషయం ఏమిటంటే ఇప్పటికే ఒకటిన్నర లక్షలయ్యింది. ఆపరేషన్‌కి మరో మూడు లక్షలంటున్నారు. బ్యాంక్ అకౌంట్ల నంబర్లు, డెబిట్ కార్డ్స్ పిన్ నెంబర్లూ అన్నీ ఆయనకే తెలుసు. అంత డబ్బు మేమెవ్వరం తేలేం. అందుకని ఆయన కనీసం సైగలైనా చేసి చెబితే..."

"ఒరి నీచుడా ! నేనెంత చేశాను వీడికి? పది తప్పి కూర్చుంటే డబ్బులిచ్చి పాస్ చేయించాను. సర్టిఫికెట్లు కొనిచ్చాను. ప్రభుత్వోద్యోగం కొనిచ్చాను. నా వెనుక వైపు సంపాదన దాచేందుకని వాడి పేర్న రెండు అకౌంట్స్ తెరిచాను. బ్యాంకు లాకర్లు వాడి భార్యా పిల్లల పేర్ల మీద తెరిచి లక్షలు దాచాను. బంగారం, వెండి దాచాను. ఇంత చేసిన నాకు, ఆసుపత్రి ఖర్చు తనవల్ల కాదంటాడా ! లేచి చావకొట్టాలనిపిస్తోంది.

"అవన్నీ మీ పర్సనల్ ప్రాబ్లమ్స్. చూడండి ఆయన బి.పి. ఎలా పెరిగిపోతోందో! మానీటర్ పగిలిపోతుందా అనిపిస్తోంది. ప్లీజ్ మూవ్ !" గద్దించాడు డాక్టర్.

మళ్ళీ ఏదో ఇంజక్షన్‌ని సెలైన్‌లోకి ఎక్కించారు. కాబోలు చెయ్యి కాలిపోతున్నట్లు బాధ.

బ్యాంక్ ఎకౌంట్ నంబర్స్ గుర్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. మొత్తం ఇరవయ్యేడు. పిల్లల పేర్లు, బంధువుల పేర్లూ వున్నాయి వాటికి. బ్యాంక్ లాకర్లున్నాయి. స్థిరాస్థి కాగితాలు, బంగారం, వెండి బిస్కట్లు దాచాను వాటిల్లో. నగలూ ఉన్నాయి. ఏవేవి, ఎక్కడెక్కడ దాచానో గుర్తుకు రావడం లేదు. ఆ వివరాలున్న డైరీని నాకు మాత్రమే తెలిసిన చోట దాచాను. ఇపుడు ఆ వివరం అలివేలుకి చెప్పాలని వుంది. ఎలా ? నోరూ, చెయ్యీ రెండూ లేవే !

అవునూ ! పిల్లలు రాలేదేం? సమాచారం తెలిసిందో, లేదో ! అంది వుండదు. లేకుంటే రెక్కలు కట్టుకుని వాలరూ !

నా పిల్లలని చెప్పుకోవడం కాదు గానీ, కొడుకూ, కూతురూ ఇద్దరికి ఇద్దరూ మేలిమి బంగారాలు. వాళ్ళని ఈ ఆసుపత్రి వాళ్ళు లోపలికి రానీయడం లేదేమో !

ఆలోచనలతో వున్న నాకు ఎప్పుడు నిద్ర పట్టిందో ఏమో ! మెలుకువ వచ్చేసరికి గుండెలో ఏదో బరువుగా వుంది. వాంతి వచ్చేలాగా ఉంది.

మాటలు వినిపిస్తున్నాయి.

"మిస్టర్ మోహన్ ! సర్జరీ అయిపోయింది. బ్లాక్స్ మూడు కాదు నాలుగున్నవి. కొద్దిరోజులా గాక మళ్ళీ మరో ప్రొసీజర్ వుంటుంది. ఇప్పుడయితే పేషెంట్ బాగానే వున్నారు."

మా వాడు, నా బంగారు కొండ, నా కన్న కొడుకు మోహన్ వచ్చాడన్న మాట.

"అంటే, ఆయన లేచి నడవగలరా డాక్టర్." ఆత్రంగా అడుగుతున్నాడు మోహన్.

"చెప్పలేం ! పెరాలిసిస్ స్ట్రోక్ వచ్చిన వెంటనే హాస్పటల్‌కి వస్తే, ట్రీట్‌మెంట్ ఎఫెక్టివ్‌గా వుండి వుండేది. బాగా ఆలస్యమవడం వలన నష్టం జరిగింది." డాక్టర్ అంటున్నాడు.

"అరె! అన్నయ్యా! ఇపుడెలా? నాన్న మాట్లాడలేరా ! నడవలేరా !" నా బంగారు తల్లి, లావణ్య వచ్చినట్లుంది. చిట్టితల్లిని కౌగిలించుకుని "నేను బాగానే వున్నానమ్మా" అని చెప్పాలని వుంది.

"సర్ ! మరో సర్జరీ అన్నారు కదా ! ఎంత కాలం పట్టవచ్చు? ఆయన మామూలుగా అయ్యే ఆశ ఎంతశాతం వుందంటారు?" మోహన్ అడుగుతున్నాడు.

"అదే చెప్పలేం ! ఆయన కోలుకునేదాన్ని బట్టీ, మీరు తీసుకునే జాగ్రత్తల్ని బట్టీ ఉంటుంది. ఇంకాసేపట్లో ఐ.సి.యు. నుండి వార్డుకి పంపుతాం. మీరే తగిన సేవలు చేసి కాపాడుకోండి. పక్షవాతం, బి.పి., షుగర్ వీటికి తోడు గుండె జబ్బు. జాగ్రత్తగా చూసుకోండి. అన్నట్లు, మిమ్మల్ని బిల్స్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు పిలిచారట, విష్ యూ గుడ్‌లక్. వస్తాను" డాక్టర్ వెళ్ళినట్లున్నాడు.

నాకు గుండె ఆపరేషన్ అయిందన్నమాట. రోగాలంటేనే రోతపుట్టే నాకు, ఇన్ని రోగాలున్నాయా!

"అది కాదురా అన్నా ! ఈయన ఈ విధంగా జీవన్మృతుడిలాగా ఏ పదేళ్ళో కూడా బ్రతకొచ్చుట. మా మెడికో ఫ్రెండ్ గీత చెప్పింది. మీ బావగారేమో గంటకో ఫోన్ కొడుతున్నారు. పిల్లల్ని ఆయనొక్కరే ఏం చూసుకోగలరు ? నే వెళ్ళిపోవాల్రా !" లావణ్య అంటోంది.

"సర్లే ! నా పరిస్థితీ అంతే ! కొత్తగా పెట్టిన వ్యాపారం. ఇండియాలో అయితే ఎలాగో నెట్టుకొచ్చేవాణ్ణి. నేనిక్కడ నిలిచిపోతే, పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టమే ! నా కెరీర్‌కే ఫుల్‌స్టాప్ పడిపోతుంది. నేనూ వెళ్ళిపోవాలి. రేపే ఎయిర్ టికెట్స్ బుక్ చేసుకుంటాను." మోహన్ అంటున్నాడు.

"ప్చ ! ఏమిటో ! సీరియస్ అనగానే అంతా అయిపోయిందేమో అనుకుని ఏడ్చుకుంటూ వచ్చాను. ఇలా మనిషి వుండీ లేనట్లుంటారను కోలేదు. కానీయ్ ! నేను కూడా రేపో, ఎల్లుండో బయల్దేరక తప్పదు." లావణ్య మాటలు అవి.

"మరి అమ్మ... ఒక్కటే..."

"తప్పదు. ఎలాగో నచ్చచెప్పాలి."

అలివేలు అక్కడ లేదు కాబోలు. వింటే ఎంత బాధపడేదో కదా ! వీళ్ళు... వీళ్ళసలు నా బిడ్డలేనా ! వీళ్ళకోసం కాదూ నా రక్తమాంసాలు ధారపోసి... కాదు... కాదు... ఎదుటివాళ్ళవి పీల్చి సంపాదించాను. ప్లాట్లు, ఫ్లాట్లు, షేర్లు, బంగారం ఎన్ని కొన్నాను ? వీళ్ళ చదువులకోసం ఎన్ని లక్షలు ఖర్చుచేసి సీట్లు కొన్నాను ? అలాంటి వీళ్ళు ఇంత కృతఘ్నులా ! ఇవాళ నాకోసం గడిపేందుకు వీళ్ళకి సమయం

లేదట. వాళ్ళ కెరీర్, వాళ్ళ కుటుంబం ముఖ్యమట. నాకే ఇంత బాధగా వుంటే అలివేలుకెంత బాధగా వుందో... నేనంటే ప్రాణం పెట్టే మనిషి తనొక్కతే కదూ...

అలివేలు కంఠం వినిపిస్తోంది.

"ఏమిట్రా మీరనేది ? ఈ కాలూ, చెయ్యి, నోరూలేని మనిషిని చూసుకోవడం నా ఒక్కదానివల్ల అవుతుందా ! మిమ్మల్ని అంత ప్రేమించారు. అంత సంపాదించి పెట్టారు. మీరు కాకపోతే ఎవర్రా ఆయన్ని చూసేది ?

"ఏంటమ్మా ఆ మాటలు ? మేం ఆయన్నేమన్నా సీట్లు కొనిమ్మన్నామా ! కోట్లు దాచి ఇమ్మన్నామా ? ఆయనకి ఇష్టమయింది, సంపాదించి పెట్టారు. దానికి మేమెలా బాధ్యులం ? అవతల నా బిజినెస్ మునిగితే నాకెంత అవమానమో తెలుసా!" మోహన్ అంటున్నాడు.

"అర్థం చేసుకో అమ్మా ! కావాలంటే మనిషిని మాట్లాడదాం. ఇంట్లో వుంచుకో. లేకపోతే ఏదైనా హోమ్‌లో చేర్చెయ్యి. నాతో కలిసి వచ్చెయ్యి. నేను లేకుండా, మా ఆయనా పిల్లలూ వుండలేరమ్మా!" లావణ్య ఉవాచ.

"ఏవిట్రా మీరనేది ? ఒక్కదాన్ని ఆయన్ని చూడగలనా ! అలా అని వదులు కోగలనా ! ప్రస్తుతం నా చేతిలో చిల్లిగవ్వలేదు. డబ్బో, డబ్బో అని వెంపర్లాడారు ఇన్నాళ్ళూ, రోగం తెచ్చుకున్నారు. నా గురించి ఏనాడైనా పట్టించుకున్నాడా ఆయన. నాకేం చేయాలో అర్థం కావడం లేదు. మీరే ఏదో తీర్మానం చేయండి." ఏడుస్తోంది అలివేలు.

"కానీలే అమ్మా ! అన్నీ సెటిల్ అయ్యాకే వెళ్తాలే ! ఓ నెలరోజుల్లో ఈయన అటో, ఇటో తేలిపోతుందిలే ! లేదూ... ఆ తర్వాత ఏ ఆశ్రమంలోనో చేర్చేద్దాం. ఈ లోపు మన అకౌంట్స్ విషయం తేల్చుకుందాం....." అనునయిస్తున్న మోహన్.

ఇపుడు... ఇపుడనిపిస్తోంది నాకు అర్జెంటుగా గుండె ఆగిపోతేనే బాగుండును అని. ఎందుకంటే నా వాళ్ళు నా కిచ్చిన గడువు నెలరోజులు. ఈ వ్యవధిలో నేను చావకపోతే, వాళ్ళే నన్ను చిత్రవధ చేస్తారేమో ! చేతలతో కాదు, మాటలతో. నా బుర్ర పనిచేస్తోందనీ, నా చెవులు వినిపిస్తున్నాయనీ తెలియని వీళ్ళు, యమధర్మరాజు కన్నా ఎక్కువగా హింసిస్తున్నారు.

"భగవాన్ ! నాలాంటి వాళ్ళందరికీ నన్నే చూపించు. నా కథే వినిపించు." భగవంతుడికి నా వేడికోలు విన్పిస్తుందో లేదో మరి.

( )

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mana+Arogya+Kathanikalu**

* * *